‘పది’ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు


ముంచంగిపుట్టులోని పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు


పెదబయలు పాఠశాలలో సదుపాయాలను పరిశీలిస్తున్న ఎంఈవో కృష్ణమూర్తి


చింతపల్లిలో గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో పరీక్షకు ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది


పరీక్షల నిర్వహణపై ఉపాధ్యాయిలు, విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

ముంచంగిపుట్టు: పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు హెచ్ఎంలు మాణిక్యాలరావు,రత్నాకుమార్,లక్ష్మీలు తెలిపారు.పరీక్షల ఏర్పాట్లును ఆదివారం వారు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తామన్నారు.ప్రతి పరీక్ష గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ,మండలంలో మూడు సెంటర్ల నుంచి 461 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని మౌలిక ఏర్పాట్లు చేశామన్నారు.

అనంతగిరి: మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో 730 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారని, ఏటీడబ్ల్యూవో కూడ వెంకటరమణ తెలిపారు. శివలింగపురం, కేజీబీవీ, అనంతగిరి 1, కొత్తవలస పరీక్షలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

పెదబయలు: పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎంఈవో కె.కృష్ణమూర్తి చెప్పారు. మండల కేంద్రంలో గురుకులు రెసిడెన్సియల్ బాలూర పాఠశాల కేంద్రంలో 215 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 218 మంది, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల–1 176 మంది మొత్తం 609 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్టు తెలిపారు.

జి.మాడుగుల: మండలంలో కేంద్రంలో ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాల్లో 541మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ప్రభుత్వం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 144మంది, గాం. దీనగరం బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో 135మంది, గురుకులం పాఠశాలలో 166మంది, జి.మాడుగుల ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 96మంది పరీక్షలకు హాజరవుతారని ఎంఈవో బాబూరావు పడాల్ తెలిపారు.

కొయ్యూరు: మండలంలో 15 పాఠశాలల నుంచి 650 మంది విద్యార్థులు మూడు కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు రాస్తున్నారని ఎంఈవో రాంబాబు చెప్పారు. దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గురుకుల పాఠశాల, కొయ్యూరు ఆశ్రమ బాలుర పాఠశాల–1, ప్రభుత్వోన్నత పాఠశాల కేంద్రాల్లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు అధికారులు తెలిపారు. మండలంలో నాలుగు కేంద్రాల్లో 590 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి తెలిపారు.

అడ్డతీగల: పది పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎంఈవో–2 పి.శ్రీనివాస్ తెలిపారు.మండలవ్యాప్తంగా ఉన్న తొమ్మిది పాఠశాలల నుంచి 400 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు.జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల వారీగా చూస్తే రాయపల్లి 11 మంది, అడ్డతీగల 73 మంది, ఎల్లవరం 36 మంది, గొంటివానిపాలెం 41 మంది, డి.భీమవరం ఆశ్రమ ఉన్నత పాఠశాల 32 మంది, అడ్డతీగల గురుకుల ఉన్నత పాఠశాల 74 మంది, అడ్డతీగల అశ్రమ బాలికల ఉన్నత పాఠశాల 80 మంది, అడ్డతీగల ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల 28 మంది, వెదురునగరం జివివికెహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 25 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. అడ్డతీగలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల రెండు చోట్ల పరీక్షా కేంద్రాలు నిర్వహిస్తామన్నారు. పరీక్షల నిర్వహణకు 23 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, బెంచీలు,విద్యుత్ సౌకర్యం కల్పన వంటి సౌకర్యాలు అన్ని కల్పించామన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి టెన్షన్ లేకుండా పరీక్షలు రాయాలని చెప్పారు.


రాజవొమ్మంగి బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నాలుగు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 439 మంది విద్యార్థులు పది పరీక్షలు రాసేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశామని ఎంఈఓ సూరయ్యరెడ్డి తెలిపారు. సింగంపల్లి బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలుర ఆశ్రమోన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించినట్టు సూరయ్యరెడ్డి చెప్పారు. .

మారేడుమిల్లి: పదో తరగతి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంఈవో తమ్మారావు తెలిపారు. మండలంలోని రెండు సెంటర్లులో 17 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలో -249, బోదులూరు బాలికల ఆశ్రమ పాఠశాలలో-89 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని పేర్కొన్నారు.ఆయా సెంటర్లలో విద్యార్థులు ప్రశాంత వాతావారణంలో పరీక్షలు రాసే విధంగా తగు చర్యలు తీసుకున్నామన్నారు.

క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి


మాట్లాడుతున్న ఎస్ఐ లోకేష్

కొయ్యూరు: ప్రజలు ఎవరు కూడా చట్టవ్యతిరేకులకు సహకరించొద్దని మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ కోరారు.ఆయన ఆదివారం బాలరేవుల రహదారిలో కొయ్యూరు సంతకు వచ్చే గిరిజనులతో మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఎవరు కూడా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడరాదన్నారు. ఎవరి వద్ద నాటు తుపాకులు ఉన్నా నేరుగా స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించాలన్నారు. వారిపై ఎలాంటి కేసులు ఉండవన్నారు. తుపాకులు ఉంచుకుని అప్పగించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు వారపు సంత

అనంతగిరి: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం సమీపంలోని సోమవారం వారపు సంత జరుగుతుంది. గిరిజనులు అటవీ ఉత్పత్తులు తీసుకువచ్చి విక్రయిస్తారు. రాజుపాక తదితర ప్రాంతాల నుంచి కొండచీపుళ్ల, తేనె, తదితర అటవీ ఉత్పత్తులతో పాటు చింతపండు, పిప్పళ్ల అమ్మకాలు ఎక్కువగా జరుగుతాయి.

నాటు తుపాకీ అప్పగింత


నాటు తుపాకీని ఎస్ఐ రామకృష్ణకు అందజేసిన రామదాసు

సీలేరు: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గాలికొండ పంచాయతీ ఆకులూరి గ్రామానికి చెందిన పంగి రామదాసు అనే వ్యక్తి తన వద్ద ఉన్న నాటు తుపాకీని ఆదివారం ఎస్ఐ జె.రామకృష్ణకు అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా నాటు తుపాకీలు గాని, లైసెన్స్ లేని ఆయుధాలు కలిగి ఉంటే స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్‌కు అప్పగించాలన్నారు. పోలీస్ దాడులలో తుపాకులు పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై ఆయుధ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

20న దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి కల్యాణం

అనకాపల్లి : స్థానిక దేమునిగుమ్మం దేవాలయంలో శ్రీ స్వయంభూ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి, అలమేలు మంగ కల్యాణం ఈనెల 20న అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సకలా రాజ్యలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 రాత్రి 7 గంటలకు సంకల్పం , 20న ధ్వజారోహణం, ఎదురు సన్నాహం, రాత్రి 8.30 గంటలకు స్వామివారి కల్యాణం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. 21న స్థాలీపాకం, 22 ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తబృందం వారిచే నామసంకీర్తన, 23న స్వామివారి గరుడసేవ, 24న ధ్వజావ రోహణం, గీతా పారాయణం, రాత్రికి డోలోత్సవం, 25న పుష్పయాగోత్సవం, ద్వాదశకాలార్చన, సప్తప్రాకార సేవ, దర్పణ దర్శనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

కొత్త అమావాస్య జాతరకు రాట మహోత్సవం


కొత్త అమావాస్య రాట వేస్తున్న కమిటీ సభ్యులు

అనకాపల్లి : స్థానిక తాకాశీవీధి శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరను పురస్కరించుకుని ఆదివారం ఆలయం వద్ద రాట మహోత్సవాన్ని ఆలయ చైర్మన్ తాకాశి రాజేష్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఎన్నికల కోడ్ పాటిస్తు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాకాశి కన్నబాబు, చందు, వీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

బూదరాళ్లలో దొంగల భయం!

కొయ్యూరు: బూదరాళ్ల పంచాయతీలో దొంగల భయంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. శనివారం రాత్రి బాలరేవులలో ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరించినట్టు స్థానికులు చెప్పారు. వచ్చిన వారు వస్తువులు లేదా చిన్న పిల్లలను ఎత్తుకుపోయే వారిగా స్థానికులు భావించి భయపడుతున్నారు. తాజగా శనివారం రాత్రి బాలరేవులలో ఇద్దరు లావు,పొడవుగా ఉన్న వ్యక్తులు సంచరించడంతో వారిని చూసి దొంగలుగా అనుమానించారు. వంతమర్రి, గరిమండ, కొత్తపల్లి, లోయలపాలెంలో దొంగలు సంచరిస్తున్నట్టు భయపడుతున్నారు. కొద్దిరోజుల కిందట బూదరాళ్లలో అనుమానస్పదంగా సంచరిస్తున్న వారిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.వారు మతిస్థిమితం లేని వారిగా తేలింది. దీనిపై ఎస్ఐ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో దొంగల సంచరిస్తున్నట్టు వస్తున్న వదంతులను నమ్మవద్దన్నారు. ఎవరైనా గ్రామాల్లో అనుమానస్పదంగా సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని ఆయన కోరారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

గిరిజనులకు దుస్తుల పంపిణీ

మోతుగూడెం: జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా, రంపచోడవరం ఓఎస్డీ కేవీ మహేశ్వర రెడ్డి, చింతూరు అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా, చింతూరు సీఐ గజేంద్ర కుమార్ ఆదేశాలతో బొడ్డగండి పంచాయతీ రెడ్డి నగర్ గ్రామంలో ఆదివారం డొంకరాయి ఎస్ఐ శివ కుమార్ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఏ సమస్య వచ్చిన తెలియజేయవచ్చన్నారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి గొడవలు లేకుండా సహకరించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు చేయవద్దని, నాటు వైద్యానికి దూరంగా ఉండాలన్నారు. అనంతరం కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామస్తులకు స్వీట్లు పంచి, 20 కుటుంబాలకు దుప్పట్లు, వాలీబాల్ కిట్ అందించారు. హెడ్ కానిస్టేబుల్ కళ్యాణ్, కానిస్టేబుళ్లు పోసియ్య, కన్నప్ప రెడ్డి, గంగరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి


తడిగిరిలో గ్రామస్తులు, పార్టీ నాయకులతో అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం

హుకుంపేట: రానున్న ఎన్నికల్లో పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని అరుకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా తడిగిరి పంచాయతీ కేంద్రంతో పాటు చీడిపుట్టు గ్రామల్లో ఆయన ఆదివారం నాయకులతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీ గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, సర్పంచ్ కాకరి బొంజుబాబు, నాయకులు ధర్మయ్యదొర, సింహాచలం, మత్స్యలింగం, చిన్నబ్బి, శ్రీను, రాజారావు పాల్గొన్నారు.


సుంకరమెట్టలో పర్యటిస్తున్న నాయకులు

అరకులోయ రూరల్: మండలంలోని సుంకరమెట్టలో వైఎస్సార్‌సీపీ నాయకులు పర్యటించారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు తదితరులు వారపు సంతలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఆశీర్వదంతో అరకు పార్లమెంట్ అభ్యర్థిగా చెట్టి తనుజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగం మత్స్యలింగం ప్రకటించడం ఎంతో సంతోషకరమన్నారు. పార్టీ శ్రేణులంతా సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు పనిచేయాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శెట్టి వెంకటరావు, విజయ్, రామ్మూర్తి, శ్రీరామ్, శత్రుగున్, గణేష్, పూర్ణ, రమేష్, రఘునాథ్, నాబో, సోమేశ్వరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్, పాస్టర్లు తదితరులు

అరకులోయ రూరల్: మండలంలోని చినలబుడు పంచాయతీ కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి మొస్య రంజిత్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ పథకాలు అందజేశారన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అరకు ఎంపీ అభ్యర్థిగా తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగం మత్స్యలింగంను ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక బాప్టిస్ట్ చర్చి ఆవరణలో క్రైస్తవ సంఘాలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాస్టర్ కృష్ణ, నాయకులు దేవదాసు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే అందరి లక్ష్యం


మాట్లాడుతున్న పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు

కొయ్యూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు పిలుపునిచ్చారు. మండలంలోని బూదరాళ్ల, మర్రివాడ, చీడిపాలెం, పోతవరం గ్రామల్లో ఆయన ఆదివారం పర్యటించారు. బూదరాళ్లలో మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ నాయకులు ప్రతీ గ్రామాన్ని సందర్శించి జగనన్న ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి, మాజీ చింతపల్లి ఎంపీపీ బాబూరావు, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సురేష్‌కుమార్,గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొడ్డేటి మహేష్, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సూరిబాబు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సర్పంచ్‌లు రాజకుమారి, చందు, పెంటమ్మ, నూకరాజు, సోమన్నదొర, సత్యానారాయణ, నాయకులు పోతురాజు, సత్యనారాయణ, అచ్యుత్ పాల్గొన్నారు.

నిత్య వ్యాయామంతో చక్కటి ఆరోగ్యం


వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యుడు శ్రీనివాసరావు

అనకాపల్లి : నిత్యం వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా జీవించవచ్చని, 40 సంవత్సరాలు పైబడి ప్రతి వ్యక్తి ఏడాదికి రెండు సార్లు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు పొలమరశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక రింగ్ రోడ్డు ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు గంట పాటు స్పీడ్ వాకింగ్ చేయడంతో శరీరంలో రక్తప్రసరణ బాగా జరుగుతుందని, వివిధ రకాలైన వ్యాధుల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వయస్సును బట్టి ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడంతో ఆరోగ్యంగా జీవించవచ్చని, రహదారులపై ఫాస్ట్‌ఫుడ్‌లు తీసుకోవడంతో వివిధ రకాలైన వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అనంతరం క్లబ్ సభ్యులు వైద్యుడు శ్రీనివాసరావును శాలువాతో సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు భీశెట్టి రామకృష్ణ, కార్యదర్శి సాంబశివరావు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ


కేజీబీవీ విద్యార్థినులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందజేస్తున్న సామాజిక కార్యకర్త సురేష్‌కుమార్


రింతాడలో పదోతరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

సాక్షి, పాడేరు: స్థానిక కేజీబీవీలోని టెన్త్ విద్యార్థినులకు పరీక్షల మెటిరియల్‌ను హుకుంపేటకు చెందిన సామాజిక కార్యకర్త తెడబారికి సురేష్‌కుమార్ మెటీరియల్‌ను ఆదివారం పంపిణీ చేశారు.పరీక్షల ప్లాంకు(అట్ట).పెన్నులను పంపిణీ చేయడంతో విద్యార్థినులంతా సంతోషం వ్యక్తం చేశారు.

గూడెంకొత్తవీధి: పదోతరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు చింతపల్లికి చెందిన చేయూత వారియర్ ట్రస్టు సభ్యులు పరీక్షలకు అవసరమైన సామగ్రిని ఆదివారం పంపిణీ చేశారు.మండలంలోని రింతాడ ఆర్‌వీనగర్ గూడెం పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే సామగ్రిని అందించారు. ట్రస్టు సభ్యులు దూనబోయిన రమణ, శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల తొలగింపు


రాజవొమ్మంగిలో తొలగించిన ఫ్లెక్సీ

గూడెంకొత్తవీధి/కొయ్యూరు/రాజవొమ్మంగి/అడ్డతీగల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ నాయకులున్న ఫొటోలు, ఫ్లెక్సీల తొలగించే ప్రక్రియను ఆదివారం నుంచి అధికారులు చేపట్టారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లతో పాటు వీధులు, ఇతరత్రా చోట్ల ఉన్న వివిధ రాజకీయ పార్టీ నాయకుల ఫ్లెక్సీలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శులు, సిబ్బంది తొలగిస్తున్నారు. జీకే వీధిలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగింపు పనులు చేపట్టారు. కొయ్యూరులో ఎంపీడీవో సీతయ్య మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. రాజవొమ్మంగిలో తహసీల్దార్ సత్యనారాయణ ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించినట్టు చెప్పారు. అడ్డతీగలలో ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వెలువడడంతో గ్రామపంచాయితీల పరిధిలోని గ్రామకార్యదర్శులు వారి సిబ్బందితో కలిసి వెళ్ళి వాటిని తొలగిస్తున్నారు.ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఫ్లెక్సీలు ఇతరత్రా ప్రచారపరమైన ప్రజలను ప్రభావితం చేసే చర్యలకు దిగరాదని తెలియజేస్తున్నారు.

కమనీయం.. కల్యాణం


స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

అనకాపల్లి: భద్రావతి సమేత శ్రీ భవన్నారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం కనులపండువగా నిర్వహించారు. స్థానిక వేల్పుల వీధి కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం స్థలంలో అనకాపల్లి పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం అర్చకులు ఆమంచి ఆంజనేయులు ఈ మహోత్సవాన్ని జరిపించారు. ముందుగా ఉదయం 9 గంటలకు సారె ఊరేగింపు నిర్వహించారు. అనకాపల్లి ముప్పనా సిల్క్స్ నుంచి కల్యాణ వేదిక వరకు స్వామివారి రథంతో ఊరేగింపుగా వచ్చారు. కల్యాణం అనంతరం సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ కల్యాణ మహోత్సవంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, సంఘం అధ్యక్షుడు పంపాన సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు వానపల్లి రామ్మోహనరావు, ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల మార్చ్‌పాస్ట్

కె.కోటపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటరు ఓటుహక్కు వినియోగించునే పరిస్థితులను కల్పించే చర్యలు తీసుకుంటున్నట్టు సీఐ స్వామినాయుడు, ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలతో మార్చ్‌పాస్ట్ నిర్వహించారు.

పక్షులను కాపాడుకునే బాధ్యత అందరిదీ


పక్షులకు ధాన్యపు కుంచెలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

అనకాపల్లి : వేసవిని దృష్టిలో పెట్టుకుని పక్షులను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు, జాతీయ వృక్షమిత్ర అవార్డు గ్రహీత కొణతాల ఫణిభూషన్ శ్రీధర్ అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ పరిధిలోని వివిధ దేవాలయాల్లో 58 ధాన్యపుకుంచులు, తాగునీటి మట్టిపాత్రలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పక్షులు అధిక ఉష్ణోగ్రతకు ఇబ్బంది పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, నేటి నుంచి ప్రతి ఇంటిపై పక్షులకు కొద్దిగా తిండి గింజలు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని కోరారు. 10 సంవత్సరాలుగా క్లబ్ ఆధ్వర్యంలో పక్షుల పరిరక్షణకు అనేక కార్యక్రమలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని రకాల పక్షులు అంతరించిపోతున్నాయని, ఉన్న పక్షులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

కొత్తకోటలో ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు


నూకాంబిక ఆలయానికి ఘటాలతో బయలుదేరిన మహిళలు

రావికమతం : కొత్తకోట గ్రామంలో శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ 10వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఊరూ వాడ ఏకమై ఇంటికో ఘటంతో డప్పుల వాయిద్యాలతో వేలాదిగా మహిళలు తరలివచ్చారు. సంబరాన్ని చూసేందుకు జనాలు తరలిరావడంతో రోడ్లు కిక్కిరిసాయి. అమ్మవారికి ఘనంగా సారె సమర్పించి ఆపై భారీ అన్నసమారా ధన నిర్వహించారు. అలాగే గ్రా మంలో భక్తాంజనేయ స్వామివారి ఆల య 30వ వార్షికోత్సవాలు కూడా ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. ఆదివారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.